ఉప్పల్: బిలుకానగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


మేడ్చల్ : మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించి వందన చేస్తున్న చైర్‌పర్సన్ టీపీకారెడ్డి, కౌన్సిలర్లు

మువ్వన్నెల మురిపెం

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- వాడవాడలో త్రివర్ణ పతాకం రెపరెపలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రజలు
- పలు చోట్ల సేవా కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉప్పల్,మేడ్చల్, మల్కాజిగిరి నియోజకవర్గాల పరిధిలో గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వీధివీధిన త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంచుకుని సంబురాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డితో పాటు మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు,కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో పాటు ఇతర పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు చోట్ల సేవా కార్యక్రమాలను సైతం నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కాలనీ సంఘాలు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

మల్కాజిగిరి :అల్వాల్‌లోని లయోలా కాలేజీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

కాప్రా సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ పి.ముకుందరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్పొరేటర్లు స్వర్ణరాజు, సింగిరెడ్డి శిలిషా సోమశేఖర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్తరామారావు, జి.శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంఓ హెచ్ డా.వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: గౌతంనగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ సునీతారాముయాదవ్


మల్లాపూర్: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్, పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు,మహిళలు

బోడుప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయజెండాను ఆవిష్కరించిన మేయర్ అజయ్‌యాదవ్, డిప్యూటీ మేయర్ స్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు

రామంతాపూర్: నెహ్రూనగర్‌లో జండా ఎగురవేసి వందనం చేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు.

శామీర్‌పేట: అలియాబాద్‌లోని సెయింట్ జోసెప్ స్కూల్‌లో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో త్యాగమూర్తుల వేషధారణల్లో చిన్నారులు


బోడుప్పల్: బోడుప్పల్ బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాలకృష్ణ ఆధ్వర్యంలో...కార్యక్రమంలో పాల్గొన్న శ్రీను, కీర్తన్‌రెడ్డి, శత్రజ్ఞ, ఉప్పరివిజయ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మొక్క నాటి నీరు పోస్తున్న ఎంఆర్‌సీఈ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్


కీసరలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద జెండావిష్కరణ


మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో...

కాప్రా: ఆదిత్యనగర్‌లోని విజయా హైస్కూల్‌లో పంద్రాగస్టువేడుకలు.పాల్గొన్న స్కూల్ కరస్పాండెంట్ రాజేశ్వర్ జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం ఎన్‌సీసీ ఎయిర్ వింగ్, ఆర్మీవింగ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు

మేడ్చల్ : మేడ్చల్ పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం చేస్తున్న ఉద్యోగులు

జవహర్‌నగర్: జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ మేయర్ మేకల కావ్య

ఉప్పల్: నాచారంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు

పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి

చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఐలా ఆధ్వర్యంలో ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి, కమిషనర్ ప్రభాకర్, పారిశ్రామికవేత్తలు తదితరులు

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

ఘట్‌కేసర్‌లో జెండాను ఎగురవేసిన అధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు

ఉప్పల్: దక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో జాతీయ గీతాలాపన చేస్తున్న విద్యార్థులు

ఉప్పల్‌లో రక్తదాన శిబిరం

అనాథాశ్రమానికి చెక్కును అందజేస్తున్న సినీ నటులు సురేష్, నిర్వాహకులు

ఉప్పల్, ఆగస్టు 15 : రక్తదానం అనేది సహాయం కాదని, అది ఒక జీవితమని సినీ నటులు సురేష్ అన్నారు. రియల్ విజన్ ఇన్ఫ్రాప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్, రియల్ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం గురువారం ఉప్పల్ భగాయత్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో రక్తదానం చేపట్టారు. ఈ మేరకు వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అదేవిధంగా అనాథాశ్రమాలకు, చెవిటి, మూగ ఫౌండేషన్లకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రియల్ విజన్ గ్రూప్ అధినేతలు గౌరీపతిరావు, బాలాజీ, కృష్ణ, సతీష్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయంలో చోరీ,ఆభరణాలు అపహరణ

శామీర్‌పేట, ఆగస్టు 15: గుర్తు తెలియని దుండగులు పెద్దమ్మ ఆలయంలో చోరీకి పాల్పడ్డారు. బంగారు, వెండి ఆభరణాలు అపహరించుకుపోయారు. ఈ సంఘటన జీనోమ్‌వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలోని అమ్మవారి రెండు వెండి కండ్లు, అరకేజీ వెండి ఆభరణాలు, 5 గ్రామాలు బంగారు మంగళసూత్రం ఎత్తుకెళ్లిపోయినట్లు నిర్వాహకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఘనంగా వీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

శామీర్‌పేట, ఆగస్టు 15: శామీర్‌పేట గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం పూజలు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రారంభమయ్యాయి. ఉత్సవ విగ్రహాలకు గ్రామస్తులు జలాభిషేకం నిర్వహించారు. గ్రామపురవీధుల్లో ఉత్స వ విగ్రహ మూర్తులకు అభిషేకాలు నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే హనుమంత్‌రావు, నక్క ప్రభాకర్‌గౌడ్, వజ్రేశ్‌యాదవ్, మాజీ కట్టమైసమ్మ తల్లి కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

శామీర్‌పేటలోని శ్రీవీరభద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో విగ్రహాలకు అభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, నక్క ప్రభాకర్‌గౌడ్, గ్రామ పెద్దలు

ఉత్తమ అధికారిగా కాప్రా తహసీల్దార్

జవహర్‌నగర్/కాప్రా, ఆగస్టు 15: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉత్తమ తహసీల్దార్‌గా కాప్రా తహసీల్దార్ సుచరిత ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరి గిన పంద్రాగస్టు వేడుకల సంద ర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా సుచరిత ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

మేడ్చల్ : హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న సెయింట్ పీటర్స్ విద్యార్థులు

కీసరలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న సొసైటీ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి

దమ్మాయిగూడ మున్సిపల్ ఆవరణలో జెట్టింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత

మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 15: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిశుభ్ర తకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం మున్సిపల్ నిధులతో కొనుగోలు చేసిన జెట్టింగ్ మిషన్‌ను చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నరేందర్ రెడ్డి, కమిషనర్ నాగమణి, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లునానూనాయక్, సుజాత, హేమలత,సురేఖ, స్వప్న, వెంకటరమణ,రమేష్‌గౌడ్,నరసింహారెడ్డి, మౌని క,శ్రీహరిగౌడ్, కోఅప్షన్ సభ్యులు పహీదాబేగం, అధికారులు ప్రభు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భారత కీర్తి మూర్తులు గ్రంథం ఆవిష్కరణ

రామంతాపూర్,ఆగస్టు 15 : డాక్టర్ నిట్టా గోపాల కృష్ణ రచించిన భారత కీర్తి మూర్తులు అనే గ్రంథాన్ని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ గురువారం రామంతాపూర్‌లో ఆవిష్కరించారు. సినిమా రంగానికే కాకుండా గోసేవ, దేశ సేవలో పాలపుంచుకుంటున్న నిట్టా గోపాల కృష్ణ సేవలు అభినందనీయమన్నారు.అనంతరం నిట్టా గోపాల కృష్ణను ప్రభాకర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇదం బ్రాహ్మణం అధ్యక్షులు ఒగిరాల రమేశ్,తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్.